## ః ధనుర్మాసోత్సవమ్ ః శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ః

ః రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 29.12.2021 ః

ః సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ః

ః గానం : శ్రీమతి జి. లావణ్య బృందం, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, తి.తి.దే. ః

**01.** పల్లవి :

మమ్ము ముందు లేపెదనని మానినీ మణీ ।
ఇమ్మెయి డంబములాడగ ఇంత సిగ్గు కలుగ దాయె ।
వమ్ము చేసి పల్కుమాట వైభవముగ నిదురించితి ।
కొమ్మా పలు కొక్కటైన కోరికలర పలుకరాదా ॥
॥ మమ్ము ముందు ॥

**02.** చరణం :

నీదు పెరటి కొలనిలోని ఎఱ్ఱ కలువలు ।
మోదమలర వికసించెను ముకుళించెను నల్ల కలువ ।
ముదుగు కాని వస్త్రములతో మురహరు పాడుచు యోగులు ।
సదమలులై జపము చేయు స్థలముల కేగుచుండిరి ॥
॥ మమ్ము ముందు ॥

**03.** చరణం :

శంఖ చక్ర ధరుడును ఆజానుబాహుడు ।
వంక బెట్టు కలువపూల వాలుకనుల సౌందర్యము ।
నీకతి ప్రేమాస్పదుడగు నీరజాక్షు కీర్తింపగ ।
ఓ కలికీ నిను పిలిచితి మోపికతో లేచిరమ్మా ॥
॥ మమ్ము ముందు ॥

\- - -